ప్రతిపక్షం
www.prathipaksham.in

శుక్రవారం 10.10.2025 | Published from: Hyderabad | సంపుటి: 18 సంచిక: 200 పేజీలు:10 వెల రూ. 5/-

@prathipaksham | prathipaksham tv telugu




రోహిత్, విరాట్ అనుభవం మాకు అవసరం 10

బీసీ కోటా పేరిట కాంగ్రెస్ మోసం

హైకోర్టు స్టేతో తేలిపోయింది

- అడ్డగోలు విధానాలు అమలు చేశారు
- 42 శాతం హామీని తుంగలో తొక్కారు
- రేవంత్ రెడ్డి బీసీలను వంచించారు
- కోర్టులో నిలబడని జీఓతో మభ్యపెట్టారు
- బీజేపీ కూడా వెన్నుపోటు పొడిచింది
- కాంగ్రెస్ మోసాన్ని హైకోర్టు ఆపింది
- ప్రజల వ్యతిరేకతను ఎదుర్కోలేక డ్రామా
- కాంగ్రెస్ కు గుణపాఠం తప్పదు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్ అక్టోబర్ 9: స్థానిక సంస్థల ఎన్నికలలో 42 శాతం బీసీ రిజర్వేషన్ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం ఇన్ని రోజులపాటు మోసపూరితంగా వ్యవహరించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గురువారం హైకోర్టు ఇచ్చిన స్టే తో 42 శాతం రిజర్వేషన్ల పేరిట కాంగ్రెస్ సర్కారు ఇంతకాలం చేసిందంతా డ్రామా తప్ప మరొకటి కాదని రుజువైపోయిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ వ్యవహరించిన మోసపూరిత విధానాలు, చట్టం పరీక్షకు నిలవకుండా వ్యవహరించిన తీరుతోనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కకుండా పోయిందన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌ను కాలరాసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలోని బీసీలను దారుణంగా మోసం చేశారని ఆరోపించారు. కేవలం మభ్యపెట్టేందుకు తెచ్చిన జీఓ న్యాయస్థానాలలో నిలబడదని బీఆర్ఎస్ చెప్పిన మాట అక్షరాలా నిజమని తేలిపోయిందన్నారు.

కులగణన నుంచి జీఓ దాకా అంతా మోసమే

'కులగణన మొదలుకుని జీఓ దాకా రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ విషయంలో అడుగడుగునా చేసిందంతా మోసం, దగా, నయవంచన తప్ప మరొకటి కాదు. కాంగ్రెస్ పార్టీ ప్రతి సందర్భంలోనూ చేస్తున్న మోసాలను, అనుసరిస్తున్న తప్పుడు విధానాలను ఎప్పటికప్పుడు

..:: మిగతా 2లో



జీఓ నంబర్ 9 హైకోర్టు స్టే

స్థానిక సంస్థల ఎన్నికలకూ నో ..

ఉత్తర్వులు జారీ చేసిన ధర్మాసనం

న్యాయవాది రవివర్మ తన వాదనలు వినిపిస్తూ రాజ్యాంగంలో రిజర్వేషన్ మీద ఎక్కడా 50 శాతం సీలింగ్ లేదని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు కలిపి 85 శాతం జనాభా ఉన్నారని, 85 శాతం జనాభాకు 42 శాతంతో కలిపి 67 శాతమే రిజర్వేషన్ ఇస్తున్నామని తెలిపారు. 15 శాతం జనాభాకు 33 శాతం ఓపెన్‌గానే ఉందని వివరించారు. రెండు రోజుల పాటు సుదీర్ఘంగా వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్ అమలుపై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. కౌంటర్ దాఖలుకు ప్రభుత్వానికి నాలుగు వారాల గడువిచ్చిన హైకోర్టు ప్రభుత్వ కౌంటర్ తర్వాత పిటిషనర్లకు రెండు వారాల గడువిచ్చింది.

- తదుపరి విచారణ 6 వారాలకు వాయిదా
- దీంతో నిలిచిపోయిన ఎన్నికల ప్రక్రియ
- నాలుగు వారాలలో కౌంటర్ దాఖలు చేయండి
- తరువాత రెండు వారాలు అభ్యంతరాలకు గడువు
- రెండో రోజు హైకోర్టులో వాడీ వేడీ వాదనలు
- రాష్ట్రంలో ఎన్నికల ప్రక్రియ ఇప్పటికే మొదలైంది
- ఈ దశలో కోర్టుల జోక్యం సరైంది కాదు
- కోర్టుకు విన్నవించిన అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి
- రాజ్యాంగంలో ఎక్కడా 50 శాతం సీలింగ్ లేదు
- 87 శాతం జనాభాకు 42 శాతం కోటానే ఇస్తున్నాం
- వాదనలు వినిపించిన మరో న్యాయవాది రవివర్మ

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 9: స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఉత్కంఠకు హైకోర్టు తెరదించింది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ నం 9పై స్టే విధించింది. ఈ మేరకు గురువారం నాడు మధ్యంతర ఉత్తర్వులను జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ పై కూడా స్టే విధించింది. నాలుగు వారాలలోగా తగు కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆ తరువాత అభ్యంతరాల దాఖలుకు పిటిషనర్లకు రెండు వారాల గడువు విధించింది. తదుపరి విచారణను

..:: మిగతా 2లో



నోటి కాడి ముద్దను దూరం చేసారు

- కేసీఆర్ నిర్వాకంతో నేడు బీసీలకు ఉరి
- 50 శాతం కోటా దాటకుండా 2018లో చట్టం
- కేంద్రంలోని బీజేపీ బిల్లులు పాస్ కాకుండా ఆపింది
- ఆ రెండు పార్టీలకు జనం 'కర్రుకాల్చి వాత' పెడతారు
- 42 శాతం వాటా బీసీలకు దక్కే వరకు ఊరుకోం
- న్యాయస్థానాలలోనూ, రాజకీయంగానూ పోరాటం
- మీడియాతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 9 : బీసీలకు రాజకీయాలలో 42 శాతం రిజర్వేషన్ కల్పించాలన్న సంకల్ప బలం ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీకి ఉందని, ఇందుకోసం న్యాయపరంగా, రాజకీయపరంగా పోరాటం చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. గురువారం రాత్రి గాంధీభవన్ లో మంత్రులు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, పార్టీ సీనియర్ నేత ఇందిరా శోభన్ తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. 2018లో టీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో పంచాయతీరాజ్ సంస్థలలో రిజర్వేషన్లు 50 శాతం మించకుండా చట్టం చేసిందని, అది నేడు

..:: మిగతా 2లో

భారత్, బ్రిటన్ కీలక ఒప్పందాలు

బ్రిటిష్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ భారత్ సందర్శిస్తున్నారు. అమెరికా సుంకాల కారణంగా ఆర్థిక వ్యవస్థ గురించి ఆందోళనలు కొనసాగుతున్న వేళ ఈ పర్యటన చాలా ముఖ్యమైనది.

భారతదేశంలో

పెట్టుబడులు అత్యుత్తమం

ప్రపంచంలోనే ఆర్థికంగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్ వృద్ధిలో పెట్టుబడులు పెట్టాలని ప్రధానమంత్రి మోడీ ప్రపంచ వ్యాపారులను ఆహ్వానించారు. ఇది సాంకేతిక సౌలభ్యం కోసమే కాదని, సమానత్వ సాధనమని చెప్పారు.



..:: 9లో



తలసరి ఆదాయంలో తెలంగాణ టాప్

- నిర్ణయాలు సానుకూల దృక్పథంతో ఉండాలి
- అమెరికా– భారత్ సంబంధాలు పెంపొందాలి
- ఆర్థిక వృద్ధికి సహకరించే విధానాలు అమలు చేయాలి
- అత్యుత్తమ పెట్టుబడులకు రాష్ట్రం స్వర్గధామం
- అమెరికా ప్రతినిధుల భేటీలో సీఎం రేవంత్ రెడ్డి

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 9: అమెరికా దేశ నిర్ణయాలు, అనుసరించే విధానాలు సానుకూల దృక్పథంతో అమెరికా -భారత్ మధ్య సంబంధాలను మరింతగా పెంపొందించేలా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. ఇటీవల అమెరికా పెంచిన సుంకాలు, హెచ్1 బీ వీసాలపై విధించిన కఠిన నిబంధనల మీద ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి నిర్ణయాలు ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేస్తుండటమే కాక అస్థిరత, అపార్థానికి దారి తీస్తాయని చెప్పారు. రెండు దేశాల మధ్య ఆర్థిక వృద్ధికి దోహదపడే విధానాలు అనుసరిస్తే ప్రపంచానికి

..:: మిగతా 2లో

బస్సెక్కి బస్ భవన్‌కు కేటీఆర్, హరీశ్

- చార్జీలు తగ్గించాలని ప్రభుత్వానికి అల్టిమేటం
- ఉచితం అంటూనే భారీగా వసూలు చేస్తున్నారు
- ప్రభుత్వం దిగి వచ్చేవరకు పోరాటం చేస్తాం
- ఆర్టీసీని ప్రయివేటు పరం చేసే కుట్ర జరుగుతోంది
- సర్కారు మీద విరుచుకుపడిన బీఆర్ఎస్ నేతలు
- పార్టీ శ్రేణులు భారీగా రావడంతో స్వల్ప ఉద్రిక్తత

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

హైదరాబాద్, అక్టోబర్ 9 : తెలంగాణలో ఆర్టీసీ చార్జీల పెంపును బీఆర్ఎస్ తీవ్రంగా తప్పుపట్టింది. మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పేరుతో కుటుంబం మీద పెనుభారం మోపుతున్నారని, ఆర్టీసీని ప్రయివేటు పరం చేసే కుట్ర జరుగుతోందని నేతలు ఆరోపించారు. చార్జీల పెంపును నిరసిస్తూ బీఆర్ఎస్ నేతలు గురువారం బస్ భవన్ ముట్టడికి యత్నించారు. అయితే, కీలక నేతలను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. అయినప్పటికీ, కేటీఆర్, హరీశ్ సహా కొద్ది మంది నేతలు ఆర్టీసీ బస్‌లలో ప్రయాణించి బస్‌భవన్‌కు చేరుకున్నారు. అక్కడ ఎండీని కలిసి వినతి పత్రం అందజేశారు. కేటీఆర్ ఓ మార్గం నుంచి, హరీశ్ రావు మెహదీపట్నం నుంచి, పద్మారావుగౌడ్ ఇంకో పక్క నుంచి బస్ ఎక్కి బస్ భవన్‌కు చేరుకున్నారు. చార్జీల పెంపుతో ఒక్కో కుటుంబంపై నెలకు వెయ్యి రూపాయల వరకు భారం పడుతుందన్నారు. మహిళలకు ఉచితం అంటూనే మిగతా వారి నుంచి భారీగా వసూలు చేస్తున్నారని అన్నారు. ఇది సరికాదని ఆర్టీసీ నష్టాలలో ఉంటే కచ్చితంగా దానికి

..:: మిగతా 2లో







'మలయాళ' హీరోల మీద ఈడీ రైడ్స్

మలయాళం ఫిలిం ఇండస్ట్రీ ప్రముఖులపై ఈడీ అధికారులు అకస్మాత్తుగా సోదాలు మొదలు పెట్టారు. సూపర్ స్టార్ మమ్మూటీకి సంబంధించి చెన్నై ఆఫీసులో తనిఖీలు చేశారు. అతని తనయుడు దుల్కర్ సల్మాన్ పై కూడా సోదాలు నిర్వహిస్తున్నారు.

9



కాంగ్రెస్ బీసీల హక్కులను పణంగా పెట్టింది

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీఓ నంబర్ 9పై హైకోర్టు స్టే విధించడానికి కాంగ్రెస్ ప్రభుత్వమే పూర్తిగా బాధ్యత వహించాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు అన్నారు.

5



'శ్రీసాన్ ఫార్మా' కోల్డ్ రిలీఫ్ ఎండీ అరెస్ట్

మధ్యప్రదేశ్‌లో మూత్రపిండాల వైఫల్యం కారణంగా 20 మంది మరణించిన కేసులో కీలక చర్యలు తీసుకున్నారు. సిరప్ తయారు చేసిన శ్రీసాన్ ఫార్మా కంపెనీ యజమాని రంగనాథన్ గోవిందన్‌ను అరెస్టు చేసారు.

9



అది ఇక ముగిసిన అధ్యాయం

న్యాయవాది తనపై షూ విసిరేందుకు యత్నించినప్పుడు తాను, జస్టిస్ కె వినోద్ చంద్రన్ షాక్ అయ్యామని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ తెలిపారు. కానీ, ఇపుడు ఆ విషయం ముగిసిపోయిన అధ్యాయమని పేర్కొన్నారు.

9